పొలం పనుల్లో రైతన్నలు బిజీబిజీ

అందోల్‌లో పొలం పనుల్లో నిమగ్నమైన రైతులు

అందోల్, జూన్ 4: రెండు రోజులగా నియోజకవర్గంలో అక్కడక్కడా చిరుజల్లులు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం సైతం పలు చోట్ల చిరుజల్లులతో మొదలై ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో రైతన్నల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. వారం రోజులుగా వరుసగా అడపా..దడపా వర్షాలు పడుతుం డడంతో రైతులు పొలం పనుల్లో బిజీగా మారారు. ఇప్పటికే కొందరు పొడిమట్టిలోనే విత్తనాలు కూడా వేసి వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.. రెండురోజులుగా కురుస్తున్న వర్షం విత్తనాలు వేసిన రైతులకు ఎంతో మేలు చేయగా ఇప్పటివరకు విత్తనాలు వేయని రైతులు నేటి నుంచి విత్తనాలు వేసేం దుకు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. మంగళవారం పలు గ్రామాల్లో రైతులు పొలాల్లో దుక్కులు దున్నుతూ విత్తనాలు వేసేందుకు సిద్ధమవుతూ కనిపించారు.

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

మామిడ్గిలో రైతులకు కంది విత్తనాలను అందజేస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ రమేశ్

న్యాల్‌కల్, జూన్ 4: కంది సాగులో మెల కువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చని జహీరాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం పంటల యాజమాన్య శాస్త్రవేత్త డాక్టర్ రమేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని మామిడ్గి గ్రామంలో రైతులకు కంది విత్తనాల ప్యాకెట్లను అందజేశారు. అనంతరం కంది సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపు రుగుల నివారణ చర్యలపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డీడీఆర్‌జీ-59 రకం కంది విత్తనాన్ని రైతులు సాగు చేసుకుంటే అధిక దిగుబడు లను సాధించేందుకు వీలుందన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి జూలై 15 వరకు సాగు చేసుకునేందుకు వాతావరణం అనుకూలంగా ఉంటుందన్నారు. విత్తుకునే మందు ట్రీకో డర్మ విరిడి కిలో విత్తనానికి 10 గ్రాములతో కలిసి శుద్ధి చేసుకోవాలని సూచించారు. కంది విత్తనం సాగు చేసుకుంటే 170 రోజుల్లోనే పంట కోతకు వస్తుందన్నారు. కార్యక్ర మంలో కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత.. జర భద్రం

- విత్తనాలు, మందుల కొనుగోలులో నకిలీలు
- ఫర్టిలైజర్ యాజమాన్యాన్ని నమ్మి మోసపోవద్దు
- అవగాహన సదస్సులకు రైతులు తప్పకుండా హాజరుకావాలి
- వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు పాటించండి

వ్యవసాయ యూనివర్సిటీ, జూన్ 4: వానకాలం సీజన్ రానేవచ్చింది. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొను గోలుకు తొందరపడవద్దని వ్యవ సాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు కొనుగోలు చేయాలని ప్రొ. జయశంకర్ తెలం గాణ రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. కొన్ని చోట్ల వేసవిలో సాగు చేసిన వివిధ పంటలకు, ముందు జాగ్ర త్తగా ఖరీఫ్‌కు సిద్ధమవుతున్న రైతులు కొను గోలులో ఫర్టిలైజర్ యాజమాన్యాన్ని నమ్మి మోసపోవద్దన్నారు. అలాగని, అందరినీ అదే రకంగా చూడవద్దని, మన జాగ్రత్తలో మనం ఉండాలని రైతులకు సూచించారు. ఆయా పంటలలో చీడ పీడలను సమర్థవంతంగా నివారించాలంటే సమగ్ర సస్యరక్షణ పద్ధ తులు పాటించాలన్నారు. రైతులు సస్యరక్షణ మందుల కొనుగోలు, చీడపీడలను సమర్థ వంతంగా నివారించే మందులను కొనుగోలు చేయక తప్పదని, కొనుగోలు చేసే సమ యంలో ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కొన్ని చోట్ల వ్యవసాయ అధికారులు, శాస్త్ర వేత్తలు అవగాహన సదస్సులు నిర్వహిస్తు న్నారు. ఈ సదస్సులకు రైతులు తప్పక హాజరు కావాలన్నారు. నేల సాంద్రత, స్వరూపం, ఆ ప్రాంత వాతావరణ పరిస్థి తులు సమీప వ్యవసాయ అధికారికి తెలిసి ఉందని, వారి సలహా మేరకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసి వాడాలన్నారు. కొనుగోలు చేస్తున్న మందు వివరాలు పొందుపర్చిన రసీదు లను తప్పనిసరిగా తీసుకోవాలని సూచిం చారు. మందు విషపూరిత గుణాన్ని బట్టి తక్కువ హాని కలిగించే మందును ఎన్నుకో వాలని, మందు ప్యాకింగ్‌పై త్రీభుజాకా రంలో వివిధ రంగుల ద్వారా విష పూరిత గుణాన్ని తెలుపుతారని పేర్కొన్నారు. విత్తన బస్తాలపై వివరాలు ఉంటాయని, ఆ వివరా లను గమనించాలని సూచించారు. ఈ ఏడాది ప్యాకింగ్ చేసిన బస్తాలు, పురుగు మందులలో ఎరుపు అత్యధిక విషపూరితం, పసుపు అధిక విషపూరితం, నీలం ఒక మోస్తాడు విషపూరితం, ఆకు పచ్చ రంగు కొద్దిపాటి విషపూరితం, లేబుల్ కాలాన్ని బట్టి మందును ఎంపిక చేసుకోవాలని పేర్కొన్నారు. ఏ పంటపై, ఏ పురుగుకు, ఏ తెగుళ్లకు నిపుణులు సిఫారసు చేసిన మందునే వాడాలన్నారు. తక్కువ కాలంలో విషప్రభావం కోల్పోయే కొత్త రకాల సస్య రక్షణ మందులను వాడాలని, మందు డబ్బా, మందు ప్యాకెట్ కొనుగోలు చేసే సమయంలో ప్యాకింగ్ గడువును నిర్ధారిం చుకుని తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవే త్తలు సూచించారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

నీటిలో కరిగే ద్రావకం లేదా.. గుళికల రూపంలో లభ్యమవుతున్న మందును అవ సరాన్ని బట్టి ఎంచుకోవాలి. పురుగు, తెగు ళ్లను బట్టి పంట దశ, నీటి లభ్యత, సమ స్యల తీవ్రతను బట్టి తీసుకోవాలని సూచిం చారు. నాసిరకం మందుల ప్రభావం ఎక్కు వగా చర్మంలోంచి శరీరంలోకి ప్రవేశించే గుణం ఉంటుందన్నారు. మోతాదు పెరిగిన ప్పుడు పంటపై విష ప్రభావం చూపిస్తుంద న్నారు. సస్యరక్షణ మందుల గుణాలపై అవ గాహన ఉన్న.. నమ్మకస్తులైన డీలర్ల వద్ద కొనుగోలు చేయాలని సూచించారు. తెగు ళ్లలో పరుగులను గుర్తించి, దగ్గరలో ఉన్న వ్యవసాయ అధికారి, విశ్వవిద్యాలయ శాస్త్ర వేత్తల సిఫారసు మేరకు సస్యరక్షణ మందు లను కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటికే

ప్రధాన పార్టీలకు పోలైన ఓట్లు

అమీన్‌పూర్, జూన్ 4: జహీరాబాద్ పార్ల మెంట్ స్థానానికి జరిగిన ఎన్నికలో అమీన్ పూర్ మున్సిపాలిటీ, మండల పరిధిలో ప్రధాన పార్టీలైన బీజేపీకి 21,558, కాంగ్రెస్ 11,552, బీఆర్ఎస్ 6,809 ఓట్లు పోల య్యాయి. పటాన్‌చెరు నియోజకవర్గంలో 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పోలైన ఓట్ల వివరాల లెక్కలు ఇలా ఉన్నాయి. బీఆ ర్ఎస్ 1,05,387, కాంగ్రెస్‌కు 98,296, బీజేపీకి 19,600, బీఎస్పీకి 46,162 ఓట్లు వచ్చాయి. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో వివిధ పార్టీలకు వచ్చిన ఓట్లను బట్టి చూస్తే బీజేపీకి 1,02,812, కాంగ్రెస్‌కు 92,937, బీఆర్ఎస్‌కు 51,720 పోలయ్యాయి.

ప్రభుత్వ బడిలో విధ్వంసం

- గుర్తు తెలియని వ్యక్తుల అరాచకం
- తలుపులు, ఫర్నిచర్ ధ్వంసం
- వైఎస్సార్ కాలనీలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఘటన

బొల్లారం, జూన్ 4: బొల్లారం మున్సిపా లిటీ పరిధిలోని వైఎస్సార్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు బీభత్సం సృష్టించారు. శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పాఠశాల తలుపులు ధ్వంసం చేసి లోనికి చొరబడ్డారు. బీరువా, ర్యాకులు, ఫ్యాన్లు, ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి చెల్లాచెదురుగా పడేశారు. రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులు ఈ ఘటన చూసి నివ్వెరపోయారు. పాఠశాల హెచ్ఎం సావిత్రి మున్సిపల్ చైర్ పర్సన్ రోజాబాల్ రెడ్డితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చెల్లాచెదురుగా పడి ఉన్న ఫర్నిచర్‌ను పరిశీలిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

నిరుపయోగంగా చేపల మార్కెట్

జిన్నారంలోని మినీ స్టేడియం సమీపంలో నిరుపయోఎగంగా చేపల మార్కెట్

- రూ.10 లక్షలతో నిర్మాణం
- పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రారంభించని వైనం

జిన్నారం, జూన్ 4: లక్షల రూపాయలతో నిర్మించిన చేపల మార్కెట్ నిరుపయోగంగా మారింది. అవసరమైన సౌకర్యాలతో ఆధుని కంగా నిర్మించి అందుబాటులోకి తెచ్చిన చేపల మార్కెట్ వినియోగంలో లేకపోవ డంతో అసలు లక్ష్యం నీరుగారుతోంది. వివ రాలలోకి వెళ్తే.. జిన్నారం శివారులోని సర్వే నంబర్ 1002లో మినీ స్టేడియం సమీపంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మార్కెట్ భవనం కోసం 2018లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. దీనికి మత్స్యశాఖ ద్వారా రూ.10లక్షలు మంజూరు చేయించారు. చేపల మార్కెట్‌ను 28 సెప్టెంబర్ 2023న ప్రారంభించారు. నీలి విప్లవాన్ని అభివృద్ధి చేయడం, మత్స్యకారు లకు చేయూతనివ్వడం ఈ మార్కెట్ నిర్మాణ ప్రధాన ఉద్దేశం. కాగా చేపల మార్కెట్ నిర్మించి తొమ్మిది నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు వినియోగంలోకి రాలేదు. దీంతో ఏ ఉద్దేశంతో చేపల మార్కెట్‌ను ప్రభుత్వం నిర్మించిందో ఆ లక్ష్యం మాత్రం నెరవేరలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు సమస్యను గుర్తించి చేపల మార్కెట్‌ను విని యోగంలోకి తేవాలని మత్స్యకారులు, స్థాని కులు కోరుతున్నారు.

ముంచుకొస్తున్న ప్లాస్టిక్ ముప్పు

- పర్యావరణం, ప్రజారోగ్యానికి చేటుగా ప్లాస్టిక్ వ్యర్థాలు
- యథేచ్ఛగా 'యూస్ అండ్ త్రో' వస్తువుల వినియోగం
- అమలుకు నోచుకోని ప్రభుత్వ ఆదేశాలు
- పట్టించుకోని ప్రజలు, అధికార యంత్రాంగం

సదాశివపేట మున్సిపల్ కార్యాలయం పక్కన మార్కెట్ యార్డులో పడేసిన ప్లాస్టిక్

సదాశివపేట, జూన్ 4: దైనందిన జీవితం లో ప్లాస్టిక్ వాడకం ఒక భాగమైంది. షాపింగ్, కూరగాయల మార్కెట్‌తోపాటు ఏ దుకాణా నికి వెళ్లినా ఏదైనా వస్తువును తీసుకువచ్చేం దుకు ప్లాస్టిక్ నిత్యావసరంగా మారింది. ప్లాస్టి క్ వాడకాన్ని జనం ఇబ్బడిముబ్బడిగా వాడే స్తున్నారు. వాతావరణం కాలుష్యం చేయ డంలో భాగస్వాములవుతున్నారు. అధికార యంత్రాంగం చూసీచూడనట్లుగా వ్యవహరి స్తుండడంతో పట్టణంలో ప్లాస్టిక్ వాడకం పెరు గుతున్నది. దీంతో మానవాళి మనుగడ ప్రశ్నా ర్థకంగా మారుతున్నది. పట్టణంలో ఎక్కడ చూసినా, ఎవరి చేతుల్లో చూసినా ప్లాస్టిక్ కవ ర్లు తప్ప వస్తువులు తీసుకెళ్లేందుకు సంచులు కానరావడం లేదు.

అధికారుల చర్యలేవి..?

పట్టణంలో యూస్ అండ్ త్రో వస్తువుల వాడకం విపరీతంగా పెరిగింది. ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు, విస్తర్లు, గ్లాసుల వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. కిరాణం దుకాణం మొదలుకుని ప్రతీ దుకాణంలో ప్లాస్టిక్ కవర్లనే వాడుతున్నారు. ప్లాస్టిక్ వాడ కాన్ని కట్టడి చేయడానికి గతంలో అధికారులు హడావుడి చేసినా ఫలితం లేదు. నియంత్రణ దిశగా చర్యలు తీసుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు నివారణ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ప్రతి షాపులో ప్లాస్టిక్ కవర్లు ఇస్తున్న యజమాను లపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.

ప్లాస్టిక్‌తో నష్టాలు..

- ప్లాస్టిక్ కవర్లు బయట పడేయడంతో మురుగు కాల్వల్లో చేరి కాల్వలు మూసు కుపోయి అపరిశుభ్రత వాతావరణం ఏర్పడుతున్నది.
- నిల్వ ఉన్న నీటిలో దోమలు, ఈగలు లాంటి వ్యాధికారక సూక్ష్మజీవులు వృద్ధి చెంది ప్రాణాంతకర వ్యాధులు వస్తు న్నాయి. భూమిలోకి ప్లాస్టిక్ వెళ్లి మట్టి లోపలి పొరను కలుషితం చేస్తున్నది.
- ప్లాస్టిక్ కవర్లలో వ్యర్థాలను వాడిన తర్వాత ఎక్కడపడితే అక్కడ పడేయ డంతో జంతువులు వాటిని తిని బలవు తున్నాయి.
- ప్లాస్టిక్‌ను వినియోగించిన తర్వాత చాలా మంది వ్యర్థాలను ఒక కుప్పగా వేసి కాల్చుతున్నారు. దాని వల్ల పర్యావ రణంలో విషపూరితమైన రసాయనాలు విడుదల అవుతున్నాయి.

ప్రత్యామ్నాయమే మేలు

ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా జనప నార(జూట్) గుడ్డ సంచులను వినియోగిం చాలి. ప్రతి ఒక్కరూ వస్తువులను తీసుకోవడా నికి బయటకు వెళ్లేటప్పుడు కచ్చితంగా గుడ్డ సంచులను వెంట తీసుకెళ్లాలి. దీంతో ప్లాస్టిక్ వాడకం తగ్గుతుంది. చికెన్, మటన్ షాపులకు వెళ్లేటప్పుడు స్టీల్ బాక్సులను తీసుకెళ్లాలి. దీంతో మాంసం కలుషితం కాకుండా ఉంటుంది.

ఇష్టారాజ్యంగా పడేయడంతో పాడైపోయిన పరిసరాలు

ఇటీవల వేసిన సీసీ రోడ్డు కింద మట్టి కొట్టుకుపోయిన దృశ్యం

సీసీ రోడ్డు కింద కొట్టుకుపోయిన మట్టి

జిన్నారం, జూన్ 4: ఖాజీపల్లి నుంచి నా రాయణ కళాశాల వరకు సుమారు రూ.1.60 కోట్ల సీఎస్ఆర్ నిధులతో సీసీ రోడ్డు నిర్మిం చారు. దాదాపు కిలోమీటరు వరకు సుమారు రెండు నెలల క్రితం సీసీ రోడ్డు వేశారు. ఈ రోడ్డు కింద, ఇరువైపులా మట్టి పటిష్టంగా వేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షానికి కొట్టుకుపోయింది. ఒకటి రెండు చోట్ల ఇదే పరిస్థితి. ఈ రోడ్డుమీద భారీ టిప్పర్లు, ట్యాంకర్లు, ఇతర పెద్ద వాహనాలు తరుచూ తిరుగుతుంటాయి. ఆ వాహనాల బరువుకు సీసీ ఎప్పుడు కూలుతుందోనని వాహనదా రులు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమల సహకారం గొప్పదే అయినా కాంట్రాక్టర్ల పని తీరుతో ఇలాంటి దుస్థితి వచ్చిందని గ్రామ స్తులు వాపోతున్నారు. ఏ ప్రమాదం జరగక ముందే త్వరగా రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

కంది డబుల్ బెడ్రూం ఇండ్ల మధ్యలో నిలిచిన మురుగునీరు

కంపుకొడుతున్న 'డబుల్' కాలనీ

కంది, జూన్ 4: కేసీఆర్ హయాంలో అన్ని హంగులతో నిర్మించి ఇచ్చిన డబుల్ బె డ్రూం ఇండ్లు నిరాదరణకు గురవుతున్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మురుగు నీటితో కంపు కొడుతున్నాయి. డ్రైనేజీల నీరు రోడ్డుపై ఏరులై పారుతున్నది. ఇంటి నుంచి బయటకు, బయట నుంచి ఇంట్లోకి వెళ్లలేని దుస్థితి. ఇండ్ల మధ్యనే మురుగు నిలవడంతో దుర్వాసనతోపాటు ఈగలు, దోమలతో నర కయాతన అనుభవిస్తున్నట్లు స్థానికులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. సరైన నిర్వహణ లేక, పంచాయతీ అధికారుల పట్టింపు లేకపోవ డంతో ఇబ్బందులు తప్పడం లేదని వాపోతు న్నారు. స్థానిక నాయకులు, అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించా లని స్థానికులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేద్దాం

ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

కోహీర్, జూన్ 4: ఒక ఎన్నికలో ఓడి నంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మంగళ వారం ప్రకటనలో పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేద్దామని కోరారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. అధికార పార్టీ చేసే తప్పులను ఎప్పటికప్పుడు ప్రజలకు వివ రించాలని సూచించారు. బీఆర్ఎస్ గతంలో ఎన్నిసార్లు గెలిచినా ఏ మాత్రం విర్రవీగలేదని, ఓడినా బాధ పడొద్దన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

A-MIX
READY MIX CONCRETE
సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను
ఏ మిక్స్ రెడీ మిక్స్ కాంక్రీట్ కంది ప్లాంట్స్ సమీపముల రెడీ మిక్స్ కాంక్రీట్ సేల్స్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ లేక బీటెక్ సివిల్ చదివి స్వంత వాహనము కలిగిన అభ్యర్థులు కంది ప్రాంతాలలో రెడీ మిక్స్ కాంక్రీట్ సేల్స్ చేయగలగాలి. ఆకర్షణీయమైన జీతం, ప్రావిడెంట్ ఫండ్, ఏసి ఫెసిలిటీస్ మరియు సంవత్సర బోనస్ సేల్స్‌పైన ఇన్సెంటివ్స్ లభించును.
Interested Candidates Apply
Mobile No. 7997990555
Mail Id: careers@arunachala.biz

కందిలో పందులతో పరేషాన్

కందిలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఎక్కడ పడితే అక్కడ గుంపులుగా తిరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనదారులకు అడ్డు వస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇండ్ల మధ్యనే తిరుగుతుండటంతో అనారోగ్యాలకు గురవుతామని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద సంఖ్యలో ఉన్న పందుల సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు. - కంది, జూన్ 4

యూకో బ్యాంక్ (భారత సరకార్ కా ఉపక్రమ్) | యూకో బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
కూకట్‌పల్లి శాఖ (1906), MIG # 298, రోడ్ నెం. 4, KPHB కాలనీ, హైదరాబాద్ - 500 072, టెలిఫోన్: 040-23055842/ 23057842, మొబైల్ నెం. 7815894995.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (SARFAESI చట్టం 2002 క్రింద)

స్థిరాస్తి అమ్మకం కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద 30 రోజుల ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002)లోని రూల్స్ 5,6,7,8 & 9తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI యాక్ట్) క్రింద బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తి వేలం అమ్మకం. బ్యాంక్ ఐకాయిలు రాబట్టుకొనుట కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" ప్రాతిపదికన** దానిని విక్రయించు హక్కుతో దిగువ తెలిపిన రుణగ్రహీత ఖాతాలలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా అధీకృత అధికారి దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు: M/s. ప్రసాద్ మోటార్స్, యజమాని & హామీదారు: శ్రీ మెండు ప్రసాద రావు, రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా: ప్లాట్ నెం. 25, సర్వే నెం. 91, టిలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, పిన్ కోడ్-500 032, మొబైల్ నెం. 7799238866.
బకాయి మొత్తం: మా డిమాండ్ నోటీసు తేది: 27-05-2022 మరియు **స్వాధీనతా ప్రకటన తేది: 05-09-2022** ప్రకారం **31-12-2021** నాటికి **రూ. 126,75, 544.27 + 31-12-2021** నుండి వర్తించని వడ్డీ మరియు ఛార్జీలు.

స్థిరాస్తుల వివరణ:
ఆస్తి నెం. 1: శ్రీ మెండు ప్రసాద రావు పేరున గల డాక్యుమెంట్ నెం. 2513/2014గా నమోదైన, సంగారెడ్డి సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్‌లో GP క్రింద మెదక్ జిల్లా, సంగారెడ్డి మండలం, ఇంద్రకరణ్ గ్రామం వద్ద గల 1504.98 చ.మీటర్లకు సమానమైన 1800 చ.గజాలు మొత్తం విస్తీర్ణం, సర్వే నెం. 105/AA/1లో నెం.లు 35, 36, 37, 38, 39, 43, 44, 45 మరియు 46 కలిగిన ఖాళీ ప్లాట్ యావత్తు (మొత్తం - తొమ్మిది ప్లాట్లు & ఒక్కొక్క ప్లాట్ విస్తీర్ణం 200 చ.గజాలు) మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 42 మరియు 40, **దక్షిణం:** ప్లాట్ నెం. 34 మరియు 47, **తూర్పు:** 30అ. వెడల్పు రోడ్, **పడమర:** 30అ. వెడల్పు రోడ్.

రిజర్వు ధర : రూ. 127.35 లక్షలు | **బయానా : రూ. 12.73 లక్షలు**

వేలం తేది & సమయం: 09-07-2024న మ॥ 1.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య

ఆస్తి తనిఖీ తేది: 06-07-2024న ఉ॥ 9.00 గం. నుండి ఉ॥ 11.00 గం. మధ్య

బయానా (EMD) దాఖలుకు ఆఖరి తేది: 08-07-2024న సా॥ 4.00 గం. వరకు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు బ్యాంక్ వెబ్‌సైట్ **https://www.ucobank.com** దర్శించండి. అమ్మకం వెబ్‌సైట్ **https://mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా **05-07-2024న మ॥ 1.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య** దిగువ సంతకందారుచే నిర్వహించబడుతుంది. కాగోరు బిడ్డర్లు సంప్రదించండి: **శాఖ మేనేజర్, యూకో బ్యాంక్, కూకట్‌పల్లి శాఖ, హైదరాబాద్-500 085.**

తేది: 04-06-2024, ప్రదేశం: హైదరాబాద్. | సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్.